క్లుప్తంగా

ఎమ్మెల్సీ కవితకు సత్కారం



ఎమ్మెల్సీ కవితకు మార్వాడి తలపాగతో సత్కరించిన దృశ్యం

అబిడ్స్: ఎమ్మెల్సీ కవితను ఘనంగా సత్కరించారు. గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్‌గౌడ్, హిందీ కేసరి నిర్వాహకులు ఆమెకు మార్వాడి తలపాగతో సత్కారం చేశారు. ఎల్బీస్టేడియంలో తెలంగాణ ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ పోటీలకు విచ్చేసిన ఆమెను సన్మానించారు.

అభినందనలు



సాహిల్‌రాజ్‌ను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

విజయనగర్‌కాలనీ: ఈ నెల 8న నగరంలో నిర్వహించిన నేషనల్ ఓపెన్‌లీగ్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్–2023 మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన 'కుమ్టే'కరాటే ఓపెన్ ఫైట్‌లో విజయనగర్‌కాలనీ నారాయణ ఈ టెక్నో పాఠశాల విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు. 10వ తరగతి చదువుతున్న సాహిల్‌రాజ్‌ను సోమవారం పాఠశాలలో అభినందించారు. నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థులు ఆటల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. ఆర్.ఐ నవీన్, ప్రిన్సిపాల్ నిర్మల, తెలంగాణ స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ కోచ్ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సెక్రటరీ జనరల్‌గా తహసీల్దార్ ఎస్పీఆర్ మల్లేష్ కుమార్



యాకుత్‌పురా: తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా చార్మినార్ తహసీల్దార్ ఎస్పీఆర్ మల్లేష్ కుమార్ ఎన్నికయ్యారు. అసోసియేషన్‌లో గత కొన్నేళ్లుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లేష్‌కుమార్‌ను ఆదివారం జరిగిన ఎన్నికల్లో సెక్రటరీ జనరల్‌గా ఎన్నుకొని పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా సోమవారం డబీర్‌పురాలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... తనకు పదోన్నతి కల్పించిన అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

సంఘం అభ్యున్నతికి కృషి



నియామకపత్రాన్ని అందుకుంటున్న సందేశ్‌యాదవ్

జియాగూడ: కార్వాన్ యాదవ్ సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని నూతనంగా సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గొట్టె సందేశ్‌యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు అశోక్‌యాదవ్, సలహాదారులు వాసుదేవ్, ప్రేమ్‌కుమార్, రాజ్‌గోపాల్‌ల చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం సందేశ్‌యాదవ్ మాట్లాడుతూ.. యాదవ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.

అలరించిన శ్రీ శ్యామ్‌బాబా కీర్తనలు



శ్యామ్‌బాబా కీర్తనలలో పాల్గొన్న సూర్యప్రకాష్ శుక్లా, లచ్చుగుప్తా తదితరులు

అబిడ్స్: శ్రీ శ్యామ్‌బాబా కీర్తనలు, ఆధ్యాత్మిక భజనలు, పెద్ద ఎత్తున నిర్వహించారు. గోషామహల్ హాజరిభవన్ వద్ద బజరంగ్‌సేనా నగర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది సూర్యప్రకాష్ శుక్లా ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక భజనలు చేశారు. భజనలు, భక్తిగీతాల అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌సేనా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లచ్చుగుప్తా, జాంబాగ్ బీజేపీ అధ్యక్షుడు అశ్విన్, మహేష్, మహేందర్, తివారి, ఆశీష్ తదితరులు పాల్గొన్నారు.

బిహార్ తరహాలో బీసీ కుల గణన చేపట్టాలి

రాచాల యుగంధర్‌గౌడ్



గన్‌పార్కు ఎదుట మాట్లాడుతున్న రాచాల యుగంధర్‌గౌడ్

నాంపల్లి: బిహార్ ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టిన మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీ కుల గణన చేపట్టాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని గన్‌పార్కు వద్ద బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రాచాల యుగంధర్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బీసీ కుల గణన చేపట్టాలని దేశంలోని బీసీలు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీసీ జన గణన చేపట్టి ఒక మంచి ప్రక్రియకు నాంది పలకడం గొప్ప పరిణామమని, దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు నితీష్ కుమార్‌ను ఆదర్శవంతంగా తీసుకోవాలని సూచించారు. బీసీలకు కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లతో పాటు శాస్త్రీయ విధానంలో సంక్షేమ పథకాలు అందాలంటే బీసీ కుల గణన తప్పనిసరిగా చేపట్టాలని అన్నారు. కుల గణన లేకపోవడం మూలంగా హక్కులను కోల్పోవడమే కాకుండా రిజర్వేషన్లు కూడా అందడం లేదని, 60 శాతం బీసీ జనాభా ఉంటే కేవలం 25 శాతం లోపే రిజర్వేషన్లు అందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ కుల గణన చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సీఎం కేసీఆర్‌కు బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగణన చేపట్టడంతో పాటు సమగ్ర కుటుంబ సర్వే లెక్కలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు సంపత్‌కుమార్, శేఖర్ గౌడ్, మేఘనాథ్, బుర్ర ఆంజనేయులు పాల్గొన్నారు.

జగన్నాథ శర్మ శత జయంతి వేడుకలు



మాట్లాడుతున్న ఆచార్య తంగెడ కిషన్‌రావు

నాంపల్లి: భరత కళా ప్రపూర్ణ వేదాంతం జగన్నాథ శర్మ శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు వర్సిటీ, భరతచూడామణి అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ హైదరాబాద్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు, ప్రవచన కర్త డాక్టర్ అనంత లక్ష్మీ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించి వేదాంతం జగన్నాథ శర్మకు నీరాజనం అందించారు. ఈ కార్యక్రమంలో నృత్య గురువులు రత్నకుమారి, వసంత, వనజా ఉదయ్, నిర్వాహకురాలు నెమలికంటి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మాట్లాడుతూ.. నాట్యమంటే మన సంస్కృతి సంప్రదాయాలను, సంస్కారాన్ని ముందుకు తీసుకెళ్లడమని చెప్పారు. ఈ సంస్కారాన్ని గురువులు ముందుకు తీసుకెళ్తున్నట్లు వివరించారు. కిషన్‌రావు మాట్లాడుతూ. ఈ ఏడాది ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు చేయబోతున్నామని, ఇందులో భాగంగా సుమారు 30 అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మజ్లిస్ సెక్యులర్ పార్టీ: ఎమ్మెల్యే



దర్గాలో పూల చాదర్ సమర్పిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: మజ్లిస్ సెక్యులర్ పార్టీ అని, అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే పార్టీ మజ్లిస్ ఒక్కటేనని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన హజ్రత్ మోయిజ్ ఉద్దీన్ తుర్కీ దర్గా షరీఫ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన దర్గా ముతవలితో కలిసి దర్గాలో పూల చాదర్ సమర్పించారు. ఆయన వెంట మజ్లిస్ కార్పొరేటర్ మహ్మద్ సలీం తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



లింగాయత్ సమాజ్ సమావేశంలో బోధనలు చేస్తున్న గురుమాజీ మహారాజ్

అబిడ్స్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు గురుమాజీ మహరాజ్ పేర్కొన్నారు. గోషామహల్ నయిబస్తీలో లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రతిరోజూ కొంతసేపు అయినా ఆధ్యాత్మిక భావాల వైపు వెళ్లాలని సూచించారు. చిన్నప్పటి నుంచే పిల్లలను ఆధ్యాత్మికతవైపు మళ్లించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. అనంతరం ఆదిత్య శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. తమ సంస్థ ఆధ్వర్యంలో తరచూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. బస్తీలు, మురికివాడల్లో ప్రత్యేకంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తమ ట్రస్ట్ గోషామహల్ నియోజకవర్గం సభ్యులకు అండగా ఉందన్నారు.

బీజేపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న అమర్ సింగ్

గోల్కొండ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కార్వాన్ నియోజకవర్గాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం కార్వాన్‌కు వచ్చిన ఆయనను బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి అమర్‌సింగ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఈటల రాజేందర్‌ను సన్మానించారు. బీజేపీ గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డిజ్వర్ సింగ్ తదితరులున్నారు.

సిటీ కళాశాల ఇపీటీఆర్ఐల మధ్య ఒప్పందం



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న వాణిప్రసాద్, బాల భాస్కర్

చార్మినార్: పరిశోధన, శిక్షణ, విద్యార్థి, అధ్యాపకుల సామర్థ్యాల పెంపుదల వంటి విషయాల్లో కలిసి పని చేయడానికి అంగీకరిస్తూ పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధన సంస్థ (ఇపీటీఆర్ఐ), ప్రభుత్వ సిటీ కళాశాలతో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. పర్యావరణ పరిరక్షణకు అవసరమైన శిక్షణ, కన్సల్టెన్సీ, అనువర్తిత పరిశోధన సేవలు, న్యాయ సహాయాన్ని అందిస్తున్న ఇపీటీఆర్ఐ తమ సంస్థలో నిర్వహించిన ఒక సమావేశంలో సంస్థ డైరెక్టర్ జనరల్ వాణిప్రసాద్, సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. రసాయన, భౌతిక, భూగర్భ, భూగోళ, వృక్ష, జంతు శాస్త్రాలు, బయోటెక్నాలజీ, మైక్రోబయోలజీ రంగాల్లో పరిశోధన, విశ్లేషణ తదితర అంశాలపై పరస్పర అవసరాల గుర్తింపు, కళాశాలకు చెందిన అర్హత కలిగిన ఆచార్యులతో కలిసి వివిధ అంశాలపై సంస్థ నిపుణుల పరిశోధన, ఆదాయ భాగస్వామ్య ప్రాతిపదికన పరస్పర ఆసక్తితో కూడిన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక, శాస్త్రీయ ప్రచురణల మార్పిడి, విద్యార్థుల క్షేత్ర సందర్శన, ఉపన్యాసాలు, ఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌లు, సమావేశాలు, వర్క్‌షాపుల నిర్వాహణ వంటి అనేక అంశాలపై రెండు సంస్థలు కలిసి పని చే స్తాయి. ఈ పరస్పర సహకారంతో నిర్వహించే కార్యక్రమాలతో విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత, భవిష్యత్ కార్యాచరణకు అవసరమైన అవగాహన పెరుగుతుందని ఇరు సంస్థల అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల నుంచి డాక్టర్ పర్వతాలు, డాక్టర్ నీరజా, ఇపీటీఆర్ఐ నుంచి డాక్టర్ శేష శ్రీనివాస్, డాక్టర్ స్వరాజ్, డాక్టర్ సుశీల, డాక్టర్ దీప్తి పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా



గోల్కొండ: చిన్నారులను చదువుల్లోనే కాకుండా వారికి భారతదేశ చరిత్ర, సంస్కృతీ, సంప్రదాయాలను తెలపాల్సిన అవసరం ఉందని టోలిచౌకి సూర్యనగర్ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ శశికళ అన్నారు. పాఠశాల వార్షిక దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నెమలిని దత్తత తీసుకున్న ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్



నెమలి దత్తతకు సంబంధించిన చెక్కును అందజేస్తున్న జయంతి కానన్

బహదూర్‌పురా: నెహ్రూ జూలాజికల్ పార్కులోని నెమలిని సోమవారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సంవత్సరం పాటు దత్తత తీసుకుంది. సంవత్సరం పాటు దత్తతకు సంబంధించిన రూ.30 వేల చెక్కును జూపార్కు క్యూరేటర్ రాజశేఖర్‌కు అందజేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ అధ్యక్షులు జయంతి కానన్ తన క్లబ్ సభ్యులతో కలిసి సోమవారం జూపార్కును సందర్శించారు. వరుసగా ఆరోసారి నెమలిని దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. జూపార్కు డిప్యూటీ క్యూరేటర్ నాగమణి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ కార్యదర్శి మృగైనీ మాథుర్, కోశాధికారి సుహాసిని ప్రభు, మమతా జైన్ ఎడిటర్, ఈఎస్ఓ స్వర్ణలత, పీడీసీ నైనా దేశాయ్, మాజీ అధ్యక్షులు రత్నారావు, లతా అగర్వాల్, మీనా గుప్తా, సీమా కుమార్, పింకీ ఆనంద్, ప్రభా ప్రకాశ్ పాల్గొన్నారు.

దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అరెస్టు చేయాలి



సుల్తాన్‌బజార్: హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం కోఠిలోని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పండరీనాథ్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, ప్రచార ప్రముఖ బాలస్వామి మాట్లాడారు. నాసికత్వం పేరుతో హిందూ వ్యతిరేక చర్యలకు మత మార్పిడికి పాల్పడుతున్న మల్లికార్జున్‌ను, సరస్వతిదేవిని దూషించిన రేంజర్ల రాజేష్‌ను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్న తెలంగాణ పోలీసులు రాజేష్‌ను పట్టుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాజేష్‌ను అరెస్టు చేయకపోతే ప్రగతి భవన్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

కేలండర్ల ఆవిష్కరణ

గౌలిపురా: ఆర్యవైశ్య సంఘం లాల్‌దర్వాజా గౌలిపురా ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర కేలండర్‌ను సోమవారం తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌తో కలిసి సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కాశెట్టి పాండుగుప్తా, సంఘం సలహాదారులు శ్రీరాం కోటయ్యగుప్తా, అధ్యక్షులు శ్రీధర మల్లికార్జునగుప్తా, ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్ గుప్తా, కోశాధికారి కొల్కూరి నర్సింహులు గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల్ల భిక్షపతి పాల్గొన్నారు.

కేశవస్వామినగర్ కురుమ సంఘం..

జియాగూడ: కురుమలకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని జంట నగరాల అధ్యక్షుడు నర్సా వినోద్‌కుమార్ కురుమ అన్నారు. ఈ మేరకు సోమవారం జియాగూడ జోన్ కేశవస్వామినగర్ కురుమ సంఘం అధ్యక్షుడు రమేష్ కురుమ ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. బోరబండ బీరలింగేశ్వర కురుమ సంఘం అధ్యక్షుడు కరాటే శివ, కార్వాన్ ప్రధాన కార్యదర్శి ఆగిరి నర్సింహ, నాంపల్లి సంఘం నాయకులు బాలప్ప, కేశవ స్వామినగర్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అశోక్ కురుమ, కోశాధికారి, యాదయ్య కురుమ పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరిస్తున్న దామోదర్, ప్రతినిధులు



కేలండర్‌ను ఆవిష్కరించిన వినోద్‌కుమార్, రమేష్

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయండి

లిబర్టీ: కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు లిబర్టీ వద్ద సోమవారం ఆందోళనకు దిగారు. పోలీసులు అడ్డుకోవడంతో నాయకులు పోలీసుల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పార్టీ కోర్ కమిటీ రాష్ట్ర సభ్యుడు డాక్టర్ డి.సుధాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోని ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

క్రీడాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



సిక్వాల్ సమాజ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన నందకిశోర్ వ్యాస్

అబిడ్స్: క్రీడాకారుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు నందకిశోర్ వ్యాస్ పేర్కొన్నారు. హోటల్ రాజధాని కన్వెన్షన్‌లో సిక్వాల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్–2023 పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో నందకిశోర్ వ్యాస్ మాట్లాడుతూ.. క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. చిన్నప్పటి నుంచే క్రీడల పట్ల ప్రతిఒక్కరూ మక్కువ చూపాలని ఆయన అన్నారు. సిక్వాల్ సమాజ్ పెద్ద ఎత్తున 16 టీమ్‌లతో క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని నందకిశోర్ వ్యాస్ పేర్కొన్నారు. సీఏ జీడీ ఉపాధ్యాయ మోతీలాల్ తివారి, హరికిషన్ ఓజా, రామ్‌దేవ్ నగ్లాజీ, సునీల్ వ్యాస్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు త్వరగా పరిష్కరించాలి



సీఎస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నర్సయ్య, నవనీతరావు

నాంపల్లి: జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు 010 పద్దు కింద ఖజానా ద్వారా పెన్షన్స్, జీతాలు చెల్లించాలని తెలంగాణ పెన్షనర్ల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నరసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పెన్షనర్లకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్స్ సకాలంలో రావడం లేదన్నారు. సానుకూలంగా స్పందించిన సోమేష్‌కుమార్ త్వరగా బిల్స్ క్లియర్ చేయాల్సిందిగా సంబంధిత అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీతరావు, నేతలు ప్రేమ్‌కుమార్, రఫీయుద్దీన్, శ్రావణ్‌కుమార్, రాములు, ఆంజనేయులు, శివయ్య, జిల్లా గ్రంథాలయాల సంస్థల పెన్షనర్ల రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలతో బీఆర్ఎస్ ఖేల్ ఖతం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

గోల్కొండ: తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చివరి ఎన్నికలు అని బీజేపీ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం కార్వాన్ మోహని ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీజేవైఎం గోల్కొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అవినీతి పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని, ఏదేమైనా ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారని, బండి సంజయ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాసంగ్రామ యాత్రలు బీజేపీ పట్లను ఆదరణను అద్దంపడుతున్నాయన్నారు. బీజేవైఎం గోల్కొండ జిల్లా అధ్యక్షుడు నితిన్ నందకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు పాండు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి అమర్‌సింగ్, కార్పొరేటర్లు దేవర కరుణాకర్, బోహిని దర్శన్, సురేఖా, ఓం ప్రకాశ్, గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డిజ్వర్ సింగ్, అశోక్‌యాదవ్ తదితరులున్నారు.

హింద్ కేసరి టైటిల్ విన్నర్‌కు సన్మానం



అభిజీత్ చంద్రకాంత్ కట్కేను సన్మానిస్తున్న గాజుల అంజయ్య

చార్మినార్: మూడు రోజుల పాటు నగరంలోని ఎల్బీ స్టేడియంలో జరిగిన హింద్ కేసరి జాతీయ సీనియర్ ఇండియన్ స్టయిల్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఫైనల్‌లో హింద్ కేసరి టైటిల్ విన్నర్‌గా నిలిచిన అభిజీత్ చంద్ర కాంత్ కట్కేను మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్, హింద్ కేసరి జాతీయ సీనియర్ ఇండియన్ స్టయిల్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్ నిర్వాహక కమిటీ కోశాధికారి గాజుల అంజయ్య ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు ఎంతో ఉత్కంఠబరితంగా కొనసాగిన కుస్తీ పోటీల్లో విజేతగా నిలిచిన పూనేలోని శివ రాందాదా తాలీం రేజ్లింగ్ సెంటర్‌కు చెందిన అభిజీత్ చంద్రకాంత్‌కు రూ.3 లక్షల నగదు బహుమతితో పాటు 4 కిలోల బరువుతో తయారు చేయించిన గదను బహుమతిగా అందజేశామన్నారు. దేశంలోని 22 రాష్ట్రాలకు చెందిన 255 జోడీలు ఈ కుస్తీ పోటీల్లో పాల్గొని టైటిల్ విన్నర్ కోసం పోరాడారన్నారు. కార్పొరేటర్ శంకర్‌యాదవ్, ఆలయం కమిటీ ప్రతినిధి గాజుల రాహుల్ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



మొదటి విజేతకు బహుమతి అందిస్తున్న దృశ్యం

గోల్కొండ: సంక్రాంతి పండగ అంటే మహిళల పండగ అని కార్వాన్ హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా సంఘం అధ్యక్షురాలు ముత్యాల దుర్గారాణి అన్నారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని హరిదాసు గొబ్బెమ్మలు, గాలిపటాల ముగ్గులు అందంగా వేశారు. ఈ సందర్భంగా ముత్యాల దుర్గారాణి మాట్లాడుతూ... మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా తాము నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు ఎంతో వెరైటీగా ఉంటున్నాయన్నారు. ఈ ముగ్గుల పోటీలకు గోల్కొండ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షురాలు బండారి రాధిక, రేణుకా యాదవ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో మొదటి విజేతగా సుప్రియా, 2వ విజేతగా అంబికా, 3వ విజేతగా మీనాక్షి నిలిచారు. కాగా వీరికి బహుమతులు అందించారు. ముగ్గుల పోటీల్లో వర్కింగ్ ప్రెసిడెంట్ స్వాతి, ఉపాధ్యక్షులు లత, కౌకుంట్ల లత, గాయత్రి, అంబిక, హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శశిధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చార్మినార్: విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో సరఫరా ఉండదని చార్మినార్ సీబీడీ ఏడీఈ తెలిపారు. షంషీర్‌గంజ్, హుండా కాలనీ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు. సత్తార్‌బాగ్, ఎస్ఎం గూడ ఓహెచ్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు. ఈద్గా, పురానాపూల్, ఘాజిబండ, రూప్‌లాల్‌బజార్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ఫలక్‌నుమా సీబీడీ ఏడీఈ పరిధిలో..

మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఫలక్‌నుమా సీబీడీ ఏడీఈ తెలిపారు. బాయ్స్‌టౌన్ ఫీడర్ పరిధిలోని ప లు ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. మశ్రత్ ఫంక్షన్ హాల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు. ఆలియాబాద్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

అఫ్జల్‌గంజ్‌లో..

అఫ్జల్‌గంజ్: 11 కే.వి గండి హనుమాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని గంగాబౌలీ, గాంధీ భవన్ ఏరియా, బాలక్‌దాస్ మఠ్, గోషామఠ్ , బలరామ్ గల్లీ తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరాఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే 11 కేవీ అంబేడ్కర్‌నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్, న్యూ అంబేడ్కర్‌నగర్, సర్వర్ నగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

షేక్‌పేట్‌లో జోరుగా అభివృద్ధి పనులు



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ఫరాజ్

గోల్కొండ: షేక్‌పేట్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని బల్దియా స్టాండింగ్ కమిటీ సభ్యులు షేక్‌పేట్ కార్పొరేటర్ మహ్మద్ రాషెద ఫరాజుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని డీలక్స్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కొత్తగా వేసిన వీడీసీసీ రోడ్డును పరిశీలించారు. అనంతరం ఆయన కాలనీలో పర్యటించి స్థానికులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్తీలతో పాటు కాలనీల్లో సైతం అభివృద్ధి పనులు చేయిస్తూ వస్తున్నానన్నారు. ఏఈ మోహన్‌రావు, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్యాం, మజ్లిస్ నాయకులు జునైబ్, జుబేర్, మౌజమ్, ఒమర్ తదితరులున్నారు.